Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1 ] AMARAVATI, FRIDAY, 17th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 17th March, 2023.

### L. A. Bill No. 1 of 2023

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Fourth Year of the Republic of India as follows,-

Short title and commencement,

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2023.

(2) section 2 shall be deemed to have come into force on and from 06.01.2023.

Amendment to Schedule VI. Act No. 5 of 2005.

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005, in Schedule VI, in the Note under Explanation IV, after Item (n) the following shall be added, namely,-

"(O) Mangalore Refinery and Petro Chemicals Limited"

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax Act, 2005 (Act No.5 of 2005) was introduced in the state with effect from 01.04.2005 providing for levy and collection of tax on intra state sales and purchases of Goods. After introduction of Andhra Pradesh Goods and Services Tax Act,2017 (Act No. 16 of 2017) with effect from 01.07.2017, all the Goods except five petroleum products namely Crude Oil, Petrol, Diesel, Natural Gas and Aviation Turbine Fuel (ATF) and Liquor for human consumption were subsumed in GST. The state continues to levy taxes on the non-GST Goods specified above.

The five petroleum products i.e. Crude Oil, Petrol, Diesel, Natural Gas and Aviation Turbine Fuel (ATF) are taxable under Schedule - VI of the Andhra Pradesh Value Added Tax Act,2005 at different rates at the point of first sale in the State. However the sale by an Oil Company to another Oil Company which are listed under Explanation IV of Schedule -VI shall not be treated as first sale and only a sale by an Oil Company to a person other than Oil Company shall be deemed to be the first sale in the State. There are 14 dealers listed from (a) to (n) as Oil Companies under Explanation IV. Mangalore Refinery and Petro Chemicals Limited requested the Government to include their name in Explanation IV facilitating to commence commercial operations by them in A.P. State.

Considering the request of Mangalore Refinery and Petro Chemicals Limited and in exercise of the powers conferred by sub-section (1) of Section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 Government have issued orders in G.O.Ms.No.IO, Revenue (CT-II) Department, Dated.06.01.2023 notifying Mangalore Refinery and Petro Chemicals Limited as Oil Company.

Sub-section (2) of section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 mandates introduction of a Bill in the State Legislature for replacing the notification issued under sub- section (1) of section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 during the sessions immediately following the date of issue of notification.

The Bill seeks to give effect to the notification mentioned above.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs,
Skill Development & Training.

**Financial Memorandum**

The Bill seeks to include Mangalore Refinery and Petro Chemicals Limited as Oil Company under Schedule VI of the APVAT Act. The inclusion facilitates the company to carry on the Commercial operations in A.P. State and pay tax on sales. Since the Bill does not increase or decrease the tax rates on petroleum products, it has no financial implications.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs,
Skill Development & Training.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

0000

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning,
Commercial Taxes and Legislative Affairs,
Skill Development & Training.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2023, మార్చి నెల, 17వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2023లోని 1వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) 2వ పరిచ్ఛేదము 6-1-2023వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని అనుసూచి-VIలో, విశదీకరణ IV క్రింద గల గమనికలో అయిటము (ఎన్) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,- అనుసూచి-VIకు సవరణ. 2005లోని 5వ చట్టము.

"(ఓ) మంగళూరు రిఫైనరీ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్.".

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రము లోపల వస్తువుల అమ్మకములు మరియు కొనుగోళ్ళపై పన్నును విధించుటకు మరియు వసూలు చేయుటకు వీలు కల్పిస్తూ 1.4.2005 నుండి రాష్ట్రములో ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 (2005లోని 5వ చట్టము)ను ప్రవేశపెట్టడం జరిగింది. 1.7.2017 నుండి ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 16వ చట్టము)ను ప్రవేశపెట్టిన తరువాత ఐదు పెట్రోలియం ఉత్పత్తులు అనగా ముడిచమురు, పెట్రోల్, డీజిల్, సహజవాయువు మరియు ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (ఏటిఎఫ్) మరియు మానవ వినియోగ మద్యము మినహా అన్ని వస్తువులను జిఎస్‌టిలో చేర్చడం జరిగింది. పైన నిర్దిష్టపరిచిన జిఎస్‌టి వస్తువులు కాని వాటిపై పన్నుల విధింపును రాష్ట్రం కొనసాగిస్తున్నది.

రాష్ట్రంలో మొదటి అమ్మకపు పాయింటు వద్ద వివిధ రేట్లకు, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని అనుసూచి-VI క్రింద ఐదు పెట్రోలియం ఉత్పత్తులు అనగా ముడిచమురు, పెట్రోలు, డీజిల్, సహజవాయువు మరియు ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (ఏటిఎఫ్)లు పన్ను విధించదగినవి. అయితే, అనుసూచి-VIలోని విశదీకరణ IV క్రింద గల జాబితాలోని ఒక చమురు కంపెనీ నుండి మరొక చమురు కంపెనీకి అమ్మకమును మొదటి అమ్మకముగా పరిగణించరాదు మరియు చమురు కంపెనీ ద్వారా మరొక చమురు కంపెనీకి కాకుండా ఒక వ్యక్తికి చేయు అమ్మకమును మాత్రమే రాష్ట్రములో మొదటి అమ్మకముగా భావించవలెను. విశదీకరణ IV క్రింద చమురు కంపెనీలుగా (ఎ) నుండి (ఎన్) వరకు గల జాబితాలో 14 మంది డీలర్లు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపములను ప్రారంభించుటకు వీలు కల్పిస్తూ తమ పేరును విశదీకరణ IVలో చేర్చవలెనని మంగళూరు రిఫైనరీ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్ ప్రభుత్వాన్ని కోరినది.

మంగళూరు రిఫైనరీ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్ అభ్యర్ధనను పర్యాలోచించి మరియు ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) ద్వారా ప్రదత్తం చేయబడిన అధికారములను పురస్కరించుకొని ప్రభుత్వము, మంగళూరు రిఫైనరీ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌ను చమురు కంపెనీగా అధిసూచిస్తూ 6-1-2023వ తేదీగల రెవెన్యూ (సిటి-II)శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.10లో ఉత్తర్వులను జారీచేసింది.

అధిసూచన తేదీకి అవ్యవహితానంతర సమావేశములలో ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన అధిసూచనకు బదులుగా చేర్చుటకు రాష్ట్ర శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టుటకుగాను ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లోని 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ఆదేశిస్తున్నది.

ఈ బిల్లు పైన పేర్కొన్న అధిసూచనను అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

**బుగ్గన రాజేంద్రనాథ్,**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసనసభ వ్యవహారములు,
నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టములోని అనుసూచి-VI క్రింద మంగళూరు రిఫైనరీ మరియు పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌ను చమురు కంపెనీగా చేర్చడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. ఈ చేర్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీ వాణిజ్య కార్యకలాపాలను కొనసాగించి విక్రయాలపై పన్ను చెల్లింపును సులభతరం చేస్తుంది. పెట్రోలియం ఉత్పత్తులపై పన్ను రేట్లను పెంచడానికి లేదా తగ్గించడానికి ఈ బిల్లు ఉద్దేశించనందున, ఏవిధమైన ఆర్థిక భారం ఉండదు.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసనసభ వ్యవహారములు,
నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసనసభ వ్యవహారములు,
నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.